2

**ఫారం-7**

రిక.నెం.2902/2021/డి.టి., తేది.03-06-2022 రెవిన్యూ డివిజన్ అధికారి వారి కార్యాలయము
భీమునిపట్నం.

• • •

భూ సమీకరణ పథకం క్రింద పాలవలస గ్రామంలో ఎం.ఎ.జి లేఔట్ అభివృద్ధి నిమిత్తం భూమి విస్తీర్ణమును ఖరారు చేయుచు తేది.14-03-2022న తుది నోటిఫికేషన్ ప్రచురించడమైనది.

ముసాయిదా భూసమికరణ పథకం దానితో పాటు భూ యజమానుల వివరములను, భూమి వినియోగింపు, పునఃనిర్మించిన ప్లాట్లను, రీఎల్లాట్మెంట్ విధానము అధారిటి/భూయజమానునికి కేటాయింపు చేయబడు ప్లాట్లు, వివిధ అవసరాలకు చేయబడు కేటాయింపులు మొదలగు వాటిపై అభ్యంతరములను/సలహాలను సంబంధిత భూ యజమానుల ఈ నోటిఫికేషన్ ప్రచురించిన 30 దినములలోగా రెవిన్యూ డివిజను అధికారి, భీమునిపట్నం వారి కార్యాలయములో దాఖలు చేయవచ్చును.

ముసాయిదా భూసమికరణ పథకం వివరములు మ్యాప్ తో సహా మెట్రోపాలిటన్ కమీషనరు, వి.ఎం.ఆర్.డి.ఎ. వారి కార్యాలయము మరియు వారి అధికారిక వెబ్ సైట్ నందు పొందుపరచబడినది. కావున కార్యాలయపు పని వేళల యందు సదరు మ్యాప్ ను తనిఖీ చేసుకొనవచ్చును.

ఈ ముసాయిదా భూసమికరణ పథకం ద్వారా రోడ్లు, డ్రైనేజి, లైటింగ్, నీటి సరఫరా మరియు ఇతర అవసరములకు ఉపయోగించు భూములన్నియు అధారిటీ వారికి ఎటువంటి ఎంకుంబిరేన్సుస్ లేకుండా మరియు భూయజమానుల హక్కులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా దఖలు పడినవి. ఎవరైనా ఆక్రమణదారులు ఉన్నచో, వారు తొలగించబడుదురు.

సర్వే నెంబరు వారి భూ యజమానుల జాబితా పాలవలస గ్రామ సచివాలయం, తహసిల్దారు వారి కార్యాలయము, ఆనందపురం మండలం, మండల పరిషద్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం, ఆనందపురం సబ్ రిజిష్టరు వారి కార్యాలయం, ఆనందపురం, రెవిన్యూ డివిజన్ అధికారి వారి కార్యాలయము, భీమునిపట్నం, వి.ఎం.ఆర్.డి.ఎ. వారి కార్యాలయము, విశాఖపట్నం. జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము మరియు జిల్లా రిజిష్టరు, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్లు వారి కార్యాలయము, విశాఖపట్నం వారి కార్యాలయములలో పరిశీలన నిమిత్తం అందుబాటులో ఉంచడమైనది. వి.ఎం.ఆర్.డి.ఎ. వారి కార్యాలయము మరియు వారి అధికారిక వెబ్ సైట్ నందు పొందుపరచబడినది.

రెవిన్యూ డివిజన్ అధికారి మరియు
అధికృత అధికారి, భూసమికరణ పథకం
భీమునిపట్నం.

Scanned with CamScanner